ఘనంగా అంబేడ్కర్ జయంతి


ఆలూర్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు


వేల్పూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి


బోధన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్ రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆర్మూర్, బాల్కొడ, బోధన్ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, యువకులు, అంబేడ్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల నూతన అంబేడ్కర్ విగ్రహాలను ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. యువకులు రక్త దానం చేశారు. ఇజ్రాయిల్‌లో తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వేల్పూర్‌లో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, ఆలూర్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్ రెడ్డి, బోధన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి, మోర్తాడ్ మండలం తొర్తిలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌కుమార్, ఆర్మూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యశ్రీనివాస్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు.


బొప్పాపూర్‌లో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ గంగారాం


రెంజల్ మండలం కూనేపల్లిలో గ్రామస్తులు


డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్‌లో..


మెండోరా మండలం సోన్‌పేట్‌లో..


బాల్కొండ మండలం బోదేపల్లిలో..


ఇజ్రాయిల్‌లో తెలంగాణ అసోసియేషన్ సభ్యులు


మోర్తాడ్ మండలం తొర్తిలో సునీల్ కుమార్


నందిపేట మండలం వెల్మల్‌లో గ్రామస్తులు


ఆర్మూర్‌లో.. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యశ్రీనివాస్


సాలూరలో దళిత సంఘాల నాయకులు


పోతంగల్ మండల కేంద్రంలో..


ఎడపల్లి మండలంలోని సాటాపూర్‌లో..

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

డొంకేశ్వర్/ బాల్కొండ/ కమ్మర్‌పల్లి/ నందిపేట/ ఆర్మూర్ టౌన్/ పెర్కిట్: డొంకేశ్వర్ మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ కీలక లీడర్లు, మాజీ సర్పంచులు ఆదివారం జిల్లా కేంద్రంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో డొంకేశ్వర్ మాజీ సర్పంచ్ చాయచందు, నడ్కుడ మాజీ ఎంపీటీసీ సంజీవ్, తొండాకూర్ మాజీ సర్పంచ్ దేవన్న, నికాల్‌పూర్ మాజీ సర్పంచ్ కల్పన సంతోష్, డొంకేశ్వర్ మాజీ లిఫ్ట్ చైర్మన్ బాబురావు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు భూమేశ్‌రెడ్డి, జిల్లా నాయకుడు దేగం గంగారెడ్డి పాల్గొన్నారు. మెండోరా మండలం చాకిర్యాల్ గ్రామానికి చెందిన సర్పంచ్ ఎడ్ల దేవన్నతో పాటు 20 మంది బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మురళి, నాయకులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండల కో ఆప్షన్ సభ్యుడు పాషా, ఆయనతో పాటు సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు రఫీ, అజారుద్దీన్, గంగారెడ్డి, నర్సయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. నందిపేట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, నాయకులు బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బాద్గుణ మాజీ సర్పంచ్ చిట్టెడి భోజారెడ్డి, చింరాజ్‌పల్లి మాజీ సర్పంచ్ తోట గణేష్, కుద్వాన్‌పూర్ మాజీ సర్పంచ్ ధర్మన్న, అయిలాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ మీసాల లక్ష్మీనారాయణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లోక హన్మాండ్లు, పద్మశాలి సంఘం, ముస్లిం నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ యాల్లసాయరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు పెంట ఇంద్రుడు, పిప్పెర సాయరెడ్డి, సాయినాథ్‌గౌడ్, గాదారి గోపి, కొండూర్ దేవిదాసు పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో బీఆర్‌ఎస్ నాయకులు గుర్రం సునీల్‌రెడ్డి నాయకత్వంలో సుమారు 50మంది, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ఆర్మూర్ నియెజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, కౌన్సిలర్ శాల ప్రసాద్, మారుతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌కు చెందిన కుంట తరుణ్, నల్లన్న, రవి, చాకలి రమేష్, పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు వైస్ మల్లారెడ్డి, ఉదయ్, నవనీత్, ముత్యం, సంజీవ్, చిరంజీవి, భాస్కర్, వంశీ, గంగారెడ్డి, పవన్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


కాంగ్రెస్‌లో చేరిన వారితో సునీల్‌రెడ్డి


కాంగ్రెస్‌లో చేరుతున్న నందిపేట నాయకులు


ఆలూర్ నాయకులకు కండువా వేస్తున్న వినయ్‌రెడ్డి

క్లుప్తంగా

డీఏ విడుదల చేయాలి

రెంజల్: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన నాలుగు పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రిటైర్డు ఎస్సై సుదర్శన్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే పెండింగ్ డీఏలను విడుదల చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాటిచ్చి మర్చిపోతున్నారని అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని డీఏలను అందించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం



రెంజల్: మండలంలోని కల్యాపూర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. యూత్ అధ్యక్షుడు నల్ల నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. గత పదేళ్ల నుంచి వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మైని అరుణ్‌కుమార్ జ్ఞాపకార్థంగా ప్రతీ ఏడాది బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు సంతోష్, గంగాదాస్, లోకేష్, సాయినాథ్, వేణు, మధు, హరి, అభిలాష్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కెమిస్ట్‌కు సన్మానం



పెర్కిట్: ఆర్మూర్ మండలంలోని మగ్గిడిలో ఆలూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కెమిస్ట్ కందాల వెంకటరమణ స్వామిని ఆర్మూర్ రూరల్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రతీ ఏడాది సీనియార్టి ప్రకారం మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నాగరాజు, తొగర్ల చిరంజీవి, విఠల్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పు రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

రుద్రూర్: జిల్లా కేంద్రంలో హనుమాన్ దీక్షాపరుడైన నరేశ్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని అఖిల భారత హనుమాన్ దీక్ష బోధన్ డివిజన్ కన్వీనర్ శివప్రసాద్ స్వామి డిమాండ్ చేశారు. కోటగిరిలో ఆదివారం దాడిని ఖండించారు. కార్యక్రమంలో బోధన్ డివిజన్ కోకన్వీనర్ పత్తి సురేశ్ స్వామి, గురుస్వాములు వెంకాగౌడ్, సాయిలు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

క్షత్రియ సమాజ్ కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో క్షత్రియ యువజన సమాజ్ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా సాత్‌పుతే సంతు, కార్యదర్శిగా దుమాని నీరజ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను క్షత్రీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు హజారి మదన్‌మోహన్, బారడ్ గంగామోహన్ సన్మానించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

మానాల మెహన్‌రెడ్డికి సన్మానం



కమ్మర్‌పల్లి: రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మానాల మోహన్‌రెడ్డిని స్వగ్రామమైన మానాలలో గ్రామస్తులు ఆదివారం ఘనంగా సత్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి, జక్కు మోహన్, జక్కు వంశీ, రాజేందర్, వీడీసీ చైర్మన్ రవీందర్, సర్పంచ్ మానస, ఉపసర్పంచ్ చంద రాజేశం, మాజీ సర్పంచులు తుక్కయ్య, సుదర్శన్‌గౌడ్, నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



రుద్రూర్: మండలం రాయకూర్‌లో ఇటీవల కురిసిన అకాల వర్షంతో మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కాటా చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. 13 రోజుల క్రితం వరి కోత కోసి ధాన్యాన్ని స్థానిక కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి పేరు రాయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తూకం చేయలేదని వాపోయారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షంతో కొంత భాగం ధాన్యం మొలకెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

ఆర్మూర్‌లో జార్జిరెడ్డి వర్ధంతి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా కమిటి ఆధ్వర్యంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ నిర్మాత జార్జిరెడ్డి 52వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఏరియా అధ్యక్షుడు ఎల్ అనిల్ కుమార్, కార్యదర్శి నిఖిల్, నాయకులు మమత, సిద్ధు, చరణ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఆర్మూర్ పట్టణానికి చెందిన స్మైల్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం పట్టాలను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సినీ, టీవీ ఆర్టిస్టులు ప్రీతి నిగం, శిల్పా రెడ్డి, ప్రిన్సిపాల్ షబానా గోహర్, డైరెక్టర్ రఫీ గోహర్, ఉపాధ్యాయినులు సంతోషిని, సింధూర, సవిత, స్వప్న, రవళి, శ్రావణి, రోజా, విమల, సరిత, ప్రసన్న, సింధూజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మనోధైర్యం ముఖ్యం



విద్యార్థులతో ఎస్‌హెచ్‌వో రవికుమార్

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు మనోధైర్యం చాలా ముఖ్యమని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవికుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్‌హాల్‌లో రాయల్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ సాంబాడి ప్రవీణ్ కుమార్ శిక్షణలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు విద్యార్థులతో కఠినంగా కాకుండా ప్రేమతో మెలగాలన్నారు. అనంతరం బెల్ట్ ప్రమోషన్ టెస్టులో పాస్ అయిన విద్యార్థులకు నూతన బెల్టులను అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది


బోధన్‌లో..



బాల్కొండలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిబ్బంది

ఆర్మూర్‌టౌన్/బోధన్ టౌన్/బాల్కొండ: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో అగ్నిమాపక శాఖ కార్యాలయాల్లో వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ వారోత్సవాలు 14 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో కార్యాలయ అధికారి మధుసూదన్‌రెడ్డి వారోత్సవాలను ప్రారంభించారు. విధి నిర్వహణలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. బోధన్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలను శాఖ అధికారి గంగాదాస్ ప్రారంభించారు. 1944లో ముంబాయిలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో అమరులైన వీరులకు గుర్తుగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్కొండ మండల అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను హెడ్ కానిస్టేబుల్ శేఖర్ ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. వారోత్సవాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



బాల్కొండ: కిసాన్‌నగర్‌లోని రామాలయం శ్రీరామ నవమి ఉత్సవాలకు ముస్తాబైంది. ఉత్సవాలు సోమవాం నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీసభ్యులు ఆదివారం తెలిపారు. సోమవారం కుల దేవత స్థాపన, అఖండ దీపారాదన, మంగళవారం అభిషేకం, బుధవారం సీతారాముల కల్యాణం ఉంటుందన్నారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా బోనాల పండుగ

ఎడపల్లి: మండలంలోని జానకంపేటలో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయ శిఖర ప్రతిష్ఠాపనకు విరాళం

బోధన్: సాలూర మండల కేంద్రం శివారులోని ఒంటి హనుమాన్ ఆలయ శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం జరుగనుంది. శిఖర ప్రతిష్ఠాపనకు స్థానిక బాల గణేశ్ మండలి సభ్యులు తమ వంతు సహాయంగా రూ. 6 వేల విరాళాన్ని ఆలయ ప్రాంగణంలో హనుమాన్ దీక్షాపరులకు ఆదివారం అందజేశారు. గంగాధర్, విఠల్, ఆకాశ్, తరుణ్, రాజు, బన్నీ, వినయ్, సభ్యులు పాల్గొన్నారు.

రాములోరికి కోటి పుష్పార్చన



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో ఉన్న కోదండ రామాలయంలో రాములోరికి సతీసమేతంగా కోటి పుష్పార్చన నిర్వహించారు. ఆలయ 50వ వార్షికోత్సవం సందర్భంగా కోటి పుష్పార్చన నిర్వహించినట్లు పండితులు తెలిపారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో రామాయణ పారాయణం చేపట్టారు. శ్రీరామ నామంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆడియో ఆవిష్కరణ



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో ఓంకార నాగశక్తి మాత ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మనీదు మనసు గొప్పది ఆడియోను మెట్‌పల్లికి చెందిన కామత్ మృగ బీడీ కంపెనీ మేనేజర్ దీకొండ రవికుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాటకు సంగీతం సమకూర్చిన మాడబోయిన ఆంజనేయులు, గాయకులు కర్కా రమేశ్‌పటేల్, కంపోజర్ దినేశ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గీత రచయిత చాట్ల నారాయణ, వీడియోగ్రాఫర్ ప్రసాద్, లక్ష్మీనర్సయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మైదాన్ (హిందీ)- 10.00, 10.25, లవ్‌గురు (తెలుగు)-01.50 శ్రీరంగనీతులు -7.40 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-5.00
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.00, 4.25, 10.50 ది ఫ్యామిలీ స్టార్ -01.00, 7.25
స్క్రీన్-3 –	బడేమియా చోటే మియా (తెలుగు)- 11.50, 6.30, గీతాంజలి మళ్లీ వచ్చింది - 3.25, 10.05
స్క్రీన్-4 –	గీతాంజలి మళ్లీ వచ్చింది - 10.15 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 1.20, 10.35 లవ్‌గురు-04.15, 7.25